క్లుప్తంగా

క్రికెట్ కిట్ అందజేత



యువతకు క్రికెట్ కిట్ అందజేస్తున్న నేతలు

కడ్తాల్: మండల పరిధిలోని మక్తమాధారం గ్రామంలో డాక్టర్ బీఆర్అంబేడ్కర్ యువజన సంఘానికి శుక్రవారం స్థానిక గ్రామ సర్పంచ్ సులోచన సాయిలు క్రికెట్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. యువత చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింహగౌడ్, ఉప సర్పంచ్ గణేశ్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, జనీల్‌కుమార్, మహేశ్ ఉన్నారు.

తహసీల్దార్ కృష్ణకు సన్మానం



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న నాయకులు

తలకొండపల్లి: మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ కృష్ణను ఘనంగా సన్మానించారు. తలకొండపల్లి మండల తాత్కాలిక తహసీల్దార్‌గా పనిచేస్తున్న కృష్ణ ఇకపై తలకొండపల్లి శాశ్వత తహసీల్దార్‌గా విధులు నిర్వహించనున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ చేశారని తహసీల్దార్ కృష్ణ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు.. తహసీల్దార్‌ను ఆయన కార్యాలయంలో సన్మానించారు. కార్యక్రమంలో శివకుమార్, ఆర్ఐ మంజుల, సర్వేయర్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

తలకొండపల్లి: మండల పరిధిలోని వెంకటాపూర్ తండాకు చెందిన పకీరా నాయక్ జీవనోపాధి కోసం హైదరాబాద్ వలస వెళ్లాడు. ఇతను సైదాబద్‌లోని ఓ అద్దె రూంలో నివాసముంటున్నాడు. గురువారం రాత్రి దురదృష్టావశాత్తు సిలిండర్ గ్యాస్ పైపు లీకై ఇంట్లో మంటలు చెలరేగాయి. దీంతో బట్టలు, బియ్యం, పప్పులు, తదితర వంట సామాన్, ఆహారపదార్థాలు కాలి బూడిదయ్యాయి. ఎవ్వరికి ఏలాంటి ప్రాణాపాయం జరుగలేదు. స్థానిక నాయకుడైన సాయి ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ పకీరాకు సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు గోపాల్‌నాయక్ ద్వారా రూ.5000 ఆర్థిక సహాయం శుక్రవారం హైదరాబాద్‌లో అందజేశారు.

నేడు రంగనాథ స్వామి కల్యాణం

హయత్‌నగర్: అబ్దుల్లాపూర్‌మెట్టు మండలం తొర్రూర్‌లోని ప్రసిద్ధి చెందిన శ్రీ గోదా సమేత రంగనాయకి రంగనాథ స్వామి దేవాలయంలో శనివారం గోదా రంగనాథ స్వామి కల్యాణోత్సవం నిర్వహిస్నున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ రణధీర్‌రెడ్డి తెలిపారు. ఉదయం 10:30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి శ్రీ కామాక్షి భక్తి ప్రచార పీఠాధిపతి శ్రీ విద్యానందేంద్ర సరస్వతి స్వామి ముఖ్య అతిథిగా విచ్చేస్తారని ఆయన పేర్కొన్నారు. కల్యాణోత్సవానికి విచ్చేయు భక్తులకు తగిన సౌకర్యాలు కల్పిస్తున్నామని రణధీర్‌రెడ్డి తెలిపారు.

వేంకటగిరి ఆలయంలో...

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని వేంకటగిరి ఆలయంలో శనివారం ఉదయం 10 గంటలకు గోదారంగనాథ స్వామి కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు కృష్ణమాచార్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.

యువత సన్మార్గంలో నడవాలి: బ్రదర్ షఫీ

కందుకూరు: కందుకూరు పీఎస్ సీఐ కృష్ణంరాజు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని టంకరి రాంరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం యూత్ అవేర్‌నెస్ ప్రోగ్రాంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు బ్రదర్ షఫీ, ఇబ్రహీంపట్నం ఏసీపీ ఉమామహేశ్వరరావు ప్రత్యేకంగా హాజరై యువతకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువతతోనే దేశభవిష్యత్ ఆధారపడి ఉందన్నారు. దేశంలో 60 శాతంకు పైగా యువత ఉందని, యువత సన్మార్గంలో నడిస్తే దేశం పురోగమిస్తుందన్నారు. నిరాశ, నిస్పృహలను వీడి ఆశావహదృక్పథంతో ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. పోలీస్ ట్రయినింగ్ టీటీఐ జోసెఫ్ గంజాయి, డ్రగ్స్ వంటి వాటితో ఏర్పడే దుష్ప్రభావాలు, డేంజరస్ డ్రైవింగ్‌తో ఏర్పడే ప్రమాదాలను గురించి దృశ్యమాధ్యం ద్వారా యువతకు వివరించారు. ఎల్బీనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాగమల్లు తన పాటల ద్వారా గంజాయి, నీలిమందు వంటి చెడు అలవాట్లకు లోనుకావద్దంటూ అవగాహన కల్పించారు. ఎంపీపీ జ్యోతిపాండు, ఎంపీటీసీలు సురేష్, మల్లేష్, రాజశేఖర్‌రెడ్డి, ఇందిర, రాములు, సర్పంచ్‌లు రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్, ప్రభాకర్, ఎస్ఐలు శ్రావణ్, కొండల్, నాగరాజు, నరేష్, ఆయా పార్టీల నాయకులు లక్ష్మీనర్సింహారెడ్డి, రాంచందర్, జయేందర్, శ్రీనివాస్, దశరథ, ఎ.పాండు, రేవంత్‌రెడ్డి,శ్రీధర్, అఫ్జల్‌బేగ్, సామయ్య, శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం



కడ్తాల్: విజేత జట్టుకు షీల్డ్ అందజేస్తున్న జెడ్పీటీసీ దశరథ్‌నాయక్



యాచారం: పోటీలను ప్రారంభిస్తున్న సీఐ లింగయ్య

- పలుచోట్ల క్రికెట్ పోటీల నిర్వహణ
- విజేతలకు బహుమతుల అందజేత

కడ్తాల్: క్రీడల్లో గెలుపోటములు సహజమని జెడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలో కడ్తాల్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కడ్తాల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు శుక్రవారం ముగిశాయి. అనిల్‌సన్నీ జట్టు(కడ్తాల్ ఈగల్స్) విజేతగా నిలిచి ట్రోఫీతో పాటు, రూ.25,116 కై వసం చేసుకోగా.. రన్నరప్‌గా మహేశ్ జట్టు (కడ్తాల్ స్ట్రైకర్) షీల్డ్‌తో పాటు రూ.12,116 గెలుపొందారు. విజేతలకు జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, వైస్ ఎంపీపీ ఆనంద్, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. హనుమాన్ యూత్ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేశ్, వార్డు సభ్యులు, నాయకులు సత్యంయాదవ్, బీచ్యానాయక్, యాదయ్యగౌడ్, శ్రీను, రాంచందర్, దేవేందర్‌గౌడ్, హర్షవర్ధన్, అశోక్‌రెడ్డి, మహేశ్ తదితరులు ఉన్నారు.

ఎంపీఎల్ క్రికెట్ టోర్నమెంట్..

తలకొండపల్లి: మండల పరిధిలోని మాదాయిపల్లిలో స్థానిక యూత్ ఆధ్వర్యంలో నిర్వహిసతఉన్న మాదాయిపల్లి ప్రీమియర్ లీగ్ (ఎంపీఎల్) క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం బీఆర్ఎస్ నేత శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. తదుపరి మాదాయిపల్లి నుంచి బొమ్మరాసుపల్లి వరకు మట్టి రోడ్డు పనులను శ్రీనివాసుయాదవ్ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ హైమావతి, రామస్వామి, ఎంపీటీసీ అంబాజీ, ఉప సర్పంచ్ అజీజ్, సత్యం, గెలువలయ్య, సత్యంగౌడ్, శ్రీను, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

వెంకట్రావ్‌పేట్‌లో..

తలకొండపల్లి: మండల పరిధిలోని వెంకట్రావ్‌పేట్‌లో వీకేపీ కింగ్స్, అండ్ వీకేపీ వారియర్స్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ క్రీడలను బీజేవైఎం అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్, ఉప సర్పంచ్ అనిల్ శుక్రవారం ప్రారంభించారు. బీజేపీ నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయికి ఎదగాలి

మాడ్గుల: గ్రామీణ స్థాయిలో ప్రతిభ కలిగిన క్రీడాకారులు భవిష్యత్‌లో జాతీయ స్థాయికి ఎదగాలని ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు వరప్రసాద్ రెడ్డి అన్నారు. మండలంలోని ఇర్విన్, కుభ్యాతండాలలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిసత ఉన్న క్రికెట్ పోటీలను శుక్రవారం వరప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. ఫౌండేషన్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం...

కడ్తాల్: క్రీడలతో శారీరక వ్యాయమంతో పాటు, స్నేహభావం పెంపొదుతుందని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అన్మాస్‌పల్లి గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను సర్పంచ్ శంకర్‌తో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభించారు. సర్పంచ్ శంకర్, నాయకులు చెన్నకేశవులు, రాజుగౌడ్, శ్రీను, యాదగిరి,రఘు తదితరులు ఉన్నారు.

క్రీడలపై ఆసక్తి చూపాలి..

యాచారం: యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలని యాచారం సీఐ లింగయ్య అన్నారు. మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామస్థాయి ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యాచారం ఎస్ఐ ప్రసాద్, గ్రామ ఉపసర్పంచ్ కావలి జగన్, గ్రామస్తులు కుందవరం లోహిత్‌రెడ్డి, రమేష్, చిక్కుడు గుండాలు, శ్రీనువాస్‌గౌడ్, ఆలుగుపల్లి శ్రీనువాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించాలి..

మంచాల: గ్రామీణ క్రీడాకారులను ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు యాదయ్య అన్నారు. శుక్రవారం మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి క్రీడోత్సవాలను ఆయన ప్రారంభించారు. మాజీ మండల కోఆప్షన్ సభ్యుడు యూసుఫ్ అలీ, సీపీఎం నాయకులు బుగ్గరాములు, గోపాల్, బుచ్చయ్య, రవి, ప్రభాకర్, గణేష్, బీరప్ప, శేఖర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కడ్తాల్: సీఎం రిలీఫ్‌ఫండ్ నిరుపేదలకు వరమని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. కడ్తాల్, ఆమనగల్లు మండలాల పరిధిలోని ముద్వీన్‌కు చెందిన సుగుణమ్మకు రూ.40వేలు, యాదమ్మకు రూ.24 వేలు, రాధకు రూ.60 వేలు, శివకు రూ. 20 వేలు మంజూరయ్యాయి. అదే విధంగా ఆమనగల్లు మండలం జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఈదన్నకు రూ.60 వేలు, ఆకుతోటపల్లి కృష్ణకు రూ.24 వేలు, రమేశ్‌కు రూ.32వేలు మంజూరయ్యాయి. మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే.. బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక నాయకులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం..

ఆమనగల్లు: పేదలకు సీఎం రిలీఫ్‌ఫండ్ పథకం వరమని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆమనగల్లు పట్టణానికి చెందిన తిరుపతయ్యకు రూ.1.25 లక్షలు, అజిలాపూర్ శివకు రూ.32 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరైంది. శుక్రవారం ఎమ్మెల్సీ నివాసంలో బాధిత కుటుంబాలకు చెక్కును ఎమ్మెల్సీ అందించారు. నాయకులు శివలింగం, శ్రీను, అప్పం శ్రీను, సురేందర్‌రెడ్డి, ఉన్నారు.

నిరుపేదలకు అండగా ప్రభుత్వం

తలకొండపల్లి: నిరుపేదలకు అండగా టీఆర్ఎస్ ప్రభుత్వం నిలుస్తోందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన బాలకిష్టమ్మకు రూ.34,500, రాంపూర్‌కు చెందిన ప్రభావతమ్మకు రూ.17,000 సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. శుక్రవారం హైదరాబాద్‌లో ఎమెల్సీ బాధిత కుటుంబ సభ్యులకు చెక్కులు అందజేశారు.

బంజారా కుంభమేళా వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



కుంభమేళా వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న గిరిజన నాయకులు

కడ్తాల్: ఈనెల 25 నుండి 30వరకు మహారాష్ట్రలోని బలగావ్ జిల్లాలో జరుగనున్న అఖిలభారత బంజారా కుంభమేళా వాల్‌పోస్టర్‌ను శుక్రవారం మండల కేంద్రంలో గిరిజన నాయకులు, ప్రజాప్రతినిధులు ఆవిష్కరించారు. కుంభమేళాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమ్లీ మోత్యానాయక్, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు లక్ష్మణ్‌నాయక్, శంకర్, రెడ్యా, బీచ్యా, పాండు, సేవ్యా, బిక్కు తదితరులు ఉన్నారు.

ఉత్సాహంగా సంక్రాంతి సంబురాలు



ఇబ్రహీంపట్నం రూరల్: బహుమతులు అందజేస్తున్న లక్ష్మారెడ్డి, రాంరెడ్డి



ఆమనగల్లు: ముగ్గులను పరిశీలిస్తున్న రాఘవేందర్‌రెడ్డి

- ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు, విద్యార్థులు

ఇబ్రహీంపట్నం రూరల్: బీఆర్ఎస్ పాలనలో అన్ని పండగలకు గౌరవం దక్కిందని రైతు సమన్వయ సమితి రంగారెడ్డి జిల్లా కన్వీనర్ వంగేటి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. సంక్రాంతి పర్వదిన్నా పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం మండలంలోని ఉప్పరిగూడ గ్రామంలో సర్పంచ్ రాంరెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రామంలోని మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. వంగేటి లక్ష్మారెడ్డి.. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్సింహారెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

ఆమనగల్లు: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో విద్యార్థులకు సంక్రాతి పండుగను పురస్కరించుకుని ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన తేజకు రూ.10 వేలు, ద్వితీయ బహుమతి గెలిచిన సాయిటీంకి రూ.6 వేలు, తృతీయ బహుమతి పరమేశ్వరికి రూ.4వేలు, నాలుగో బహుమతి అక్షయకు రూ.2వేలను ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ అందజేశారు. విద్యార్థులకు పండుగ విశిష్టతను తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ అనసూయ, ఉపాధ్యాయులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.

కొనసాగుతున్న ధనుర్మాసోత్సవాలు



ప్రసాదం అందజేస్తున్న అర్చకులు

తలకొండపల్లి: మండల పరిధిలోని దేవుని పడకల్ శ్రీ వేంకటేశ్వస్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. రేపు ఉదయం 11 గంటలకు గోదాదేవి కల్యాణం ఉంటుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీశైలం, ఉపసర్పంచ్ తిరుపతి, ఈఓ మోహన్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శంకర్, మాజీ ఎంపీటీసీ రవి, ఆలయ అసిస్టెంట్ ఆంజనేయులు పాల్గొన్నారు.


భగీరథ నీటి సరఫరాలో అంతరాయం

- పండుగ పూట ప్రజల్లో ఆందోళన

యాచారం: శ్రీశైలం ప్రాజెక్టు వద్ద మిషన్ భగీరథ నీటి సరఫరా పైపులైన్‌లో మరమ్మతుల నేపథ్యంలో పదిరోజులుగా జిల్లాలోని పలు ప్రాంతాలకు నీటిసరఫరా నిలిచిపోయింది. వేసవికాలంలో నీటిఎద్దడి ఇబ్బందులు లేకుండా ముందు జాగ్రత్త చర్యగా పైపులైన్‌లో మరమ్మతులు చేస్తున్నారు. మరమ్మతుల నేపథ్యంలో తక్కువ నీటి సరఫరా చేయడం వల్ల గ్రామాల్లో నీటి సమస్య ఉత్పన్నమైంది. రెండు రోజులుగా నీటి సరఫరా ప్రారంభమైనప్పటికీ ముచ్చర్ల మిషన్ భగీరథ కేంద్రం వద్ద పైపులైన్ లీకేజీ సమస్యతో ఇబ్రహీంపట్నం, యాచారం, కందుకూర్, మహేశ్వరం తదితర మండలాల్లోని 250పైగా గ్రామాలకు నీటి సరఫరా నిలిచిపోయింది. సంక్రాంతి పండుగ నేపథ్యంలో నీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఇదే విషయమై మిషన్ భగీరథ ఏఈ అనిరుద్‌ను సంప్రదించగా పైపులైన్‌లో లీకేజీల వల్ల పక్షం రోజులుగా తక్కువ నీటి సరఫరా వస్తున్నట్లు, శుక్రవారం మధ్యాహ్నం సమస్య తీరిందని అన్నారు. శనివారం అన్ని గ్రామాలకు పూర్తిస్థాయిలో నీటి సరఫరా అవుతుందని ఆందోళన చెందవద్దని అన్నారు.

పండుగకి ఊరెళ్తున్నారా..

- ప్రజలకు సీఐ లింగయ్య సూచనలు



యాచారం: ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సీఐ లింగయ్య

యాచారం: సంక్రాంతి పండుగకు ఊళ్లకు వెళ్లే వారు ఇంట్లో డబ్బు, బంగారు నగలు ఉంచి వెళ్లవద్దని యాచారం సీఐ లింగయ్య ప్రజలకు సూచించారు. మండల పరిధిలోని యాచారం, మాల్ తదితర గ్రామాల్లో దొంగతనాల నివారణకు ప్రజల్లో చైతన్యం, అవగాహన కల్పించారు. పండుగ సందర్భంగా ఇంటి ముందు ముగ్గులు వేసే సమయంలో మహిళలు ఒంటరిగా ఉండరాదని అన్నారు. మాల్, యాచారం కేంద్రాల్లో ప్రయాణికులకు, ప్రజలకు, వ్యాపారస్తులకు అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఖాళీ ప్రదేశాల్లో ఎగురవేయండి..

ఇబ్రహీంపట్నం రూరల్: పండుగ నేపథ్యంలో గాలిపటం ఎగురవేసేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని ఇబ్రహీంపట్నం మండల విద్యుత్‌శాఖ ఏఈ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు లేని ఖాళీ ప్రదేశాల్లో పతంగులు ఎగురవేయాలని తెలిపారు. బిల్డింగ్‌పైన గాలిపటం ఎగురవేసేటప్పుడు పెద్దలు తప్పనిసరిగా పిల్లల దగ్గర ఉండాలని కోరారు. కరెంట్ వైర్లకు దారం చుట్టుకునే ప్రమాదం ఉందని చెప్పారు. ప్రజలు పండగను ప్రశాతంగా జరుపుకునేలా చూడాలని తెలిపారు .

మెయిన్స్ పరీక్షకు ఉచిత శిక్షణ

తలకొండపల్లి: ఎస్ఐ, కానిస్టేబుల్ ఈవెంట్లలో అర్హత సాధించిన అభ్యర్థులు సబ్జెక్టులలో ప్రావీణ్యం సాధించి మెయిన్స్‌లో అత్యధిక మార్కులను స్కోర్ చేసేందుకు ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ కేంద్రాన్ని ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశు శుక్రవారం హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఐరైజ్, ఆర్మీ అకాడమీ ఆధ్వర్యంలో సుమారుగా 1200 మంది అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు జెడ్పీటీసీ తెలిపారు. మండల పరిధిలోని ఆయా గ్రామాలకు సంబంధించి ప్రిలిమ్స్, ఈవెంట్లలో క్వాలిఫై అయిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని ఆయన కోరారు.

18 నుంచి కంటి వెలుగు

తలకొండపల్లి: ఈనెల 18నుంచి నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని గట్టుఇప్పలపల్లి ఆరోగ్య కేంద్ర డాక్టర్ సైదమ్మ శుక్రవారం తెలిపారు. తలకొండపల్లి మండలం మండలం గట్టుఇప్పలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చంద్రధన గ్రామంలో ఈనెల 18న నిర్వహించే కంటి వెలుగును కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు ఆమె తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నడువనునన్న ఈ కార్యక్రమం జూన్ 5 వరకు కొనసాగుతుందని తెలిపారు. సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

18 నుంచి పశువైద్య శిబిరాలు

కడ్తాల్: మండల పరిధిలోని గ్రామాల్లో పశుసంవర్థక శాఖ ఆధ్వర్యంలో ఈనెల 18 నుంచి పశువుల్లో గర్భకోశ వ్యాధి నివారణ శిబిరాలు నిర్వహించనున్నట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ బానునాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18న మక్తమాధారం, 19న రేకులకుంట, 20న పల్లెచెలకతండా, 21న గోవిందాయిపల్లి తండాలలో శిబిరాలు నిర్వహించనున్నట్లు.. రైతులు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆడపిల్లలను కాపాడుకుందాం

- ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పల్లవి, కల్పన

మంచాల: ఆడపిల్లల పట్ల వివక్షత వీడి వారిని కాపాడుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పల్లవి, కల్పన అన్నారు. శుక్రవారం మంచాల మండల కేంద్రంలో బేటీ బచావో-బేటీ పఢావో కార్యక్రమంలో భాగంగా (ఐఎల్ఏసీ) ఇంక్రిమెంటల్ లెర్నింగ్ అప్రోచ్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలో ఆడ, మగ సమానం అన్నారు. అన్ని రంగాల్లో ఆడపిల్లలు మరింత ముందుకుపోవడం జరుగుతుందన్నారు. ఎక్కడ ఏమాత్రం కూడా వివక్షత చూపించరాదన్నారు. ఆడపిల్లలను పుట్టనిద్దాం-ఎదగనిద్దాం-చదవనిద్దాం అనే నినాదంతో ముందుకుపోవాలన్నారు. ఇద్దరు ఆడపిల్లలు గల తల్లిదండ్రులను శాలువాలు కప్పి సన్మానం చేశారు. అదే విధంగా ఇద్దరు ఆడపిల్లల పుట్టినరోజు వేడుకలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

రవీందర్‌రెడ్డికి పీఆర్‌టీయూ సన్మానం



రవీందర్‌రెడ్డిని సన్మానిస్తున్న పీఆర్‌టీయూ నేతలు

ఇబ్రహీంపట్నం రూరల్: ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ నూతన వైస్ చైర్మన్‌గా నియమితులైన కల్వకోలు రవీందర్‌రెడ్డిని పీఆర్‌టీయూ పక్షాన శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని కొంగకలాన్‌లో కల్వకోలు రవీందర్‌రెడ్డి నివాసానికి వెళ్లి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు పరమేష్, రాష్ట్ర బాధ్యులు వెంకట్‌రెడ్డి, ప్రశాంత్, రంగారెడ్డి పాల్గొన్నారు.

బడంగ్‌పేట, మీర్‌పేట అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- మంత్రి సబితారెడ్డి



బడంగ్‌పేట్: బడంగ్‌పేట, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్లలో అభివృద్ధి పనులకు, సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటుకు రూ.11.36 కోట్లు ప్రత్యేక నిధులు మంజూరు అయినట్లు శుక్రవారం విద్యాశాఖమంత్రి సబితారెడ్డి ఒక ప్రకటలో తెలిపారు. కార్పొరేషన్ పరిధిలోని బడంగ్‌పేట క్రాస్ రోడ్డునుంచి సీకేఆర్, టీకేఆర్ ఫంక్షన్‌హాల్ మీదిగా బాలాపూర్ వరకు రూ.30 లక్షలతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. అలాగే బాలాపూర్ క్రాస్ రోడ్డు నుంచి నాదర్‌గుల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వరకు రూ.2.50 కోట్లతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు నిధులు మంజూరు అయినట్లు వెల్లడించారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ నూతన కార్యాలయం నుంచి గుర్రంగూడ క్రాస్ రోడ్డు వరకు రూ.1.20 కోట్లతో లైటింగ్ సిస్టం ఏర్పాటు చేస్తారని పేర్కొన్నారు. రూ.45 లక్షలతో బడంగ్‌పేటలోని అయ్యంగారి బేకరి నుంచి అల్మాస్‌గూడ కమాన్ వరకు, అలాగే రూ.50 లక్షలతో అల్మాస్‌గూడలోని కోమటికుంట చెరువు నుంచి బీఎన్‌రెడ్డి వరకు వీధిదీపాల ఏర్పాటుకు నిధులు విడుదల అయినట్లు తెలిపారు. మల్లాపూర్ క్రాస్ రోడ్డు నుంచి కుర్మల్‌గూడ, నాదర్‌గుల్, మీదిగా గుర్రంగూడ వరకు రూ.1.50 కోట్లతో సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటుకు నిధులు మంజూరు అయ్యాయన్నారు. అంబేడ్కర్ విగ్రహం నుంచి అల్మాస్‌గూడ వరకు రూ.37 లక్షలతో వీధిదీపాల ఏర్పాటుకు సుగుమం అయిందన్నారు.

మీర్‌పేట్ కార్పొరేషన్‌లో..

మీర్‌పేట్ కార్పొరేషన్ పరిధిలో మంత్రాల చెరువు సుందరీకరణ కోసం రూ.2 కోట్లు మంజూరు అయినట్లు వెల్లడించారు. మరో కోటి రూపాయలతో మంత్రాల చెరువులో లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. జిల్లెలగూడలోని స్వాగత్ గ్రాండ్ నుంచి నందనవనం వరకు రూ.50 లక్షలతో సెంట్రల్ లైటింగ్‌ను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ప్రశాంతిహిల్స్ నుంచి విజ్ఞాన్‌పూరి కాలనీ వరకు రూ.76 లక్షలతో సెంట్రల్ వీధిలైట్లను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. మొత్తంగా మీర్‌పేట్, బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లకు కలిపి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు రూ.11.36 కోట్లు ప్రభుత్వం నుంచి నిధులు విడుదల అయినట్లు మంత్రి సబితారెడ్డి వివరించారు. ప్రజలకు మంత్రి సబితారెడ్డి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రణాళికలతోనే పంచాయతీల అభివృద్ధి

- అవగాహన సమావేశంలో నేతలు, అధికారులు



యాచారం: శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ సుకన్య

కడ్తాల్: గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై ప్రజాప్రతినిధులకు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కమ్లీమోత్యానాయక్ అధ్యక్షతన అవగాహన సమావేశం నిర్వహించారు. సమవేశానికి ఎంపీపీతో పాటు, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, వైస్ ఎంపీపీ ఆనంద్, ఎంపీడీఓ రామకృష్ణ, మండల పరిధిలోని వివిధ శాఖల అధికారులు, గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉప సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు. గ్రామాలను అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో ఉంచేందుకు మండల పంచాయతీ, గ్రామ పంచాయతీలకు సంబంధించిన 29 అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈనెల 18, 19 తేదీల్లో గ్రామాలవారిగా గ్రామ పంచాయతీ ప్రణాళికలపై అవగాహన సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల మండల అధికారులు, ఉపసర్పంచ్‌లు, కార్యదర్శులు ఉన్నారు.

ప్రణాళికలను సిద్ధం చేయండి..

తలకొండపల్లి: 2023-24వ సంవత్సారానికి గ్రామాల అభివృద్ధి ప్రణాళికలను తయారు చేసుకోవాలని ఎంపీడీఓ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, వివిధ శాఖల మండలాధికారులతో గ్రామాభివృద్ధి పనులపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీఓ రఘు, వివిధ శాఖల మండలాధికారులు, కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అవృద్ధిలో ప్రణాళిక ముఖ్యం..

యాచారం: గ్రామాభివృద్ధిలో ప్రణాళిక ఎంతో ముఖ్యమని ఎంపీపీ కొప్పు సుకన్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం బ్లాక్ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారీపై సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, కార్యదర్శులకు అవగాహన, శిక్షణ కార్యక్రమం జరిగింది. జెడ్పీటీసీ సభ్యురాలు జంగమ్మ, ఎంపీడీఓ విజయలక్ష్మీ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు రమేష్, పెద్దయ్య, హబీబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

మంచాల మండల కార్యాలయంలో..

మంచాల: గ్రామాలు సంపూర్ణంగా అభివృద్ధి చెందాలంటే ఖచ్చితంగా ప్రణాళిక ప్రకారం ముందుకు పోవాలని మంచాల ఎంపీపీ నర్మద అన్నారు. శుక్రవారం మంచాల మండల కార్యాలయంలో సబ్‌కీ యోజన-సబ్‌కీ వికాస్ పథకంలో భాగంగా గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారీపై ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ శ్రీనివాస్ గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ తేజ్ సింగ్, డిప్యూటీ తహసీల్దార్ నర్సింహారెడ్డి, ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.